గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర-పామూరు : తూర్పు రాయలసీమ పట్టబద్రుల నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బలపరిచిన కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి ఓటర్స్‌ను కోరారు. మండలంలోని బలిజపాలెం పంచాయతీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తెలుగుదేశం అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాల్సిందిగా ఓటర్స్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ప్రకాశం జిల్లా

నూతన డీసీఎస్ఓని కలసిన ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఏ ఉదయ్ భాస్కర్‌ని కార్యాలయంలో పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పువ్వాల రామ్మూర్తి, సిద్ధవటం ఆదినారాయణరెడ్డి, కటకం భాను, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 13వ తేదీన జరుగనున్న తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ పట్టుబద్రుల నియోజకవర్గాల నుండి వైసీపీ మద్దతునిస్తున్న అభ్యర్థుల విజయాన్ని చూస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బుధవారం మండలంలోని పడమర కట్టకిందపల్లి, చిలంకూరు తదితరు గ్రామాలలో ఉపాధ్యాయులు, పట్టుభద్రులను కలసి వైసిపి బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, బద్దిపూడి మార్క్, జొన్నలగడ్డ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడు గేట్లు పెట్టలేనివాడు మూడు రాజధానులు ఏం కడతాడు?

- నీటి నిర్వహణ చేతకాదు, ద్యాములను కాపాడలేని జగన్‌కు పాలించే హక్కు లేదు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరవు, దామచర్ల జనార్దన్ విమర్శ

విశాలాంధ్ర-ఒంగోలు : గుండ్లకమ్మ ప్రాజెక్టుకు మూడు గేట్లు పెట్టలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు ఏం నిర్మిస్తారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు విమర్శించారు. జిల్లాలోని మద్దిపాడు మండలంలోని మల్లవరంలోని కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించి వరదనీటి ఉధృతికి కొట్టుకుపోయిన గేటు మరమ్మత్తు పనులను దేవినేని, దామచర్లలు బుధవారం పరిపశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఉమ్మడి ప్రకాశం రైతులు, ప్రజలను నట్టేటముంచారన్నారు. తాగు, సాగు అవసరాలుతీర్చే నీటిని సముద్రంపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల క్రితం గేటు విరిగిన నేటికీ గేటు ఏర్పాటు చేయకపోవడం వైకాపా ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దమని,3 టీఎంసీలు నిల్వ ఉండాల్సిన ప్రాజెక్టులో 1.7టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండడంతో ఈ ప్రాజెక్టు దిగువలో 80వేల ఎకరాలకు పైగా ఉన్న గుండ్లకమ్మ ఆయుకట్టు పరిధిలో మిర్చి,పొగాకు, మొక్కజొన్న సాగు చేపట్టడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. 15-20 రోజుల్లో తడులకు నీళ్ళు అవసరమవుతాయని రైతులకు నీరు అందించే పరిస్థితి ప్రణాళిక బద్ధంగా వ్యవహరించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మూడున్నరేళ్ళ కాలంలో గేట్లు కనీస మరమ్మత్తులు (మెయింటెనెన్స్)కు నోచుకోక వరదనీటికి కొట్టుకుపోయిందని, విరిగిన గేటును వెంటనే మరమ్మతులు చేపట్టక పోవడంతో పక్క గేట్లు నీటి ప్రవాహానికి దాదాపుగా అన్ని గేట్లు దెబ్బతిన్నాయని అన్నారు. విరిగిపోయిన 3 నెంబర్ గేటు స్థానంలో కొత్త గేటు ఏర్పాటుకు ప్రతిపాదించిన కనీసం టెండర్లు పిలిచిన దాఖలాలు లేవని 6,7 నెంబర్ గేట్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గేట్లు ఏర్పాటు చేయకపోవడం కారణంగా రెండు నెలల తరబి ఎగువ నుండి వచ్చిన దాదాపు 15టీఎంసీల నీరు సముద్రం పాలుచేయడం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆయుకట్టు రైతాంగం లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కంచర్ల శ్రీకాంత్ గెలుపునకు కృషి చేయాలి

- దర్శి మాజీ ఎమ్మెల్యే పాపారావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : తెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపునకు కృషి చేయాలని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో మేదరమెట్ల కొండలరావు ఇంటి వద్ద బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పట్టబద్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్సీ అబ్జర్వర్ నల్లపాటి రామచంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. పాపారావు మాట్లాడుతూ టిడిపి బలపరిచిన తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపునకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పట్ట బద్రులుఅందరూ ఐక్యంగా కృషిచేసి గెలిపించాలని కోరారు. గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు ఓటర్లను కలిసి అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, మాజీ జడ్పిటిసిలు కొక్కెర నాగరాజు, వరగాని పోలు, కెల్లంపల్లి ఎంపీటీసీ కుంటా నాగేశ్వరరావు, వేముల సర్పంచి గజ్జెల ఆదెమ్మ సుబ్బారెడ్డి, పసుపుగళ్ళు మాజీ సర్పంచి ఇందూరి పిచ్చి రెడ్డి, ముండ్లమూరు సర్పంచ్ వద్దిపోగు గురవయ్య, మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి, సుంకర వారి పాలెం గ్రామ పార్టీ టిడిపి అధ్యక్షులు మీనిగ రామ లక్ష్మయ్య, ముప్పాళ్ళ కోటేశ్వరరావు, గంగినేని శేషగిరిరావు, కాటూరి గురవయ్య పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు అట్టలు పెన్నులు, పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : బుధవారం వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో కొమరోలు మండలం తాటిచర్ల పంచాయితీ జిల్లా పరిషత్ స్కూల్ నందు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆరవీటి చంద్రశేఖర్ వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సూరే నాగేశ్వరావు సంయుక్తంగా మన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ బాదం వెంకటేశ్వర్లు సొంత ఖర్చులతో పాఠశాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు వారి చేతుల మీదుగా పంచడం జరిగింది. అలాగే పదవ తరగతి పరీక్షల్లో ఫస్ట్ మార్క్ అండ్ సెకండ్ మార్క్ వచ్చిన వారికి మంచి గిఫ్ట్ కూడా ఇస్తాను చెప్పడం జరిగింది అలాగే ఈరోజు నుండి మార్చి మూడో తారీకు వరకు అనగా 35 రోజులు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ క్లాసులు ఉన్నందువల్ల మన బాదం వెంకటేశ్వర్లు వీరికి అల్పాహార విందు అరేంజ్ చేయడమైనది అలాగే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ బాదం వెంకటేశ్వర్లు గారికి స్కూల్ హెచ్ఎం శేషు కుమార్‌కి వాసవి క్లబ్ తరపున సన్మానం చేయడం జరిగింది. అలాగే స్కూల్ హెడ్మాస్టర్ శేషుకుమార్ మాట్లాడుతూ ఈ వాసవి క్లబ్ సభ్యులందరికి ఇంత ఘనంగా మా స్కూలు విద్యార్థిని విద్యార్థులకు అందించినందుకు అందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ బాదం వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ కందగట్ల వెంకటరమణ రివిజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆరవీటి చంద్రశేఖర్ వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సురే నాగేశ్వరావు స్కూల్ హెచ్ఎం సూరే శేషు కుమార్, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాత్రూమ్‌కు తాళం వేసిన కాంట్రాక్టర్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలోని పందివానిపల్లి గ్రామంలో ఏడుకొండలు ఓ మధ్య తరగతి వ్యక్తి. తన తహతుకు మించి రూ. 2 లక్షల 60 వేలు ఖర్చు పెట్టి (అప్పు చేసి) ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సౌకర్యం కొరకు బాత్రూంలు కట్టించాడు. బిల్లు కోసం కలెక్టర్‌తో సహా సంబంధిత అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా 4 సంవత్సరాల నుండి తిరుగుతన్న బిల్లు మాత్రం రాలేదు. దీంతో విసిగిపోయిన ఏడుకొండలు బాత్రూంలకు తాళాలు వేసాడు. అక్కడే తన 4 ఏళ్ళ కొడుకుతో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేసాడు. చిన్న మొత్తం బిల్లు చెల్లించేందుకు నాలుగేళ్ల కాలం అవుతున్న చెల్లించక పోవటంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. మరొక వైపు రోజు ఉపయోగించే బాత్రూంలకు తాళాలు వేయటంతో 1 నుండి 5 వ తరగతి విద్యార్థులు అసౌకర్యానికి లోనవుతున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైకాపా బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎంపీపీ ఎం.మురళీ కృష్ణ చిన్నారి కట్ల మాజీ సర్పంచ్

ఉడుముల గురువా రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బుధవారం మండలము లోని చిన్నారికట్ల గ్రామంలో ఓటర్లు కలుసుకొని శ్యాం ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు.

ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో ప్రతి ఇంటింటికి తిరిగి ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్‌లు వేగవంతం చేయాలని ఈవోపీఆర్డి పి ఓబులేసు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో గల గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి ఆయుష్మాన్ భారత్‌లో పేర్లు నమోదు చేసి రిజిస్ట్రేషన్‌లు చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. మార్చి చివరినాటికి నూరు శాతం వసూలు చేయాలన్నారు. సచివాలయాల్లో ఈ సర్వీస్‌లు మెరుగుపరచాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, కే కొండయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారమే నగదు వేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఉపాధి పనులలో ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారమే నగదువేయాలని ఉపాధి ఏపీవో కే కొండయ్య అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో బుధవారం సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. పనుల వద్ద కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. కూలీల మస్టర్‌లో అవకతవ కలకు పాల్పడితే సహించేది లేదన్నారు. పనుల వద్ద కూలీలకు మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి తరలిన జేసీఎస్ కన్వీనర్లు

విశాలాంధ్ర - తాళ్లూరు : దర్శి అసెంబ్లీ నియోజకవర్గం లోని ఆరుగురు జేసిఎస్ సచివాలయ కన్వీనర్లు బుధవారం తిరుపతిలో జరిగే సమావేశానికి తరలి వెళ్లారు. దర్శి శాసన సభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరుగుతున్న తూర్పు రాయలసీమ ప్రత్యేక సమావేశానికి జేసిఎస్ సచివాలయ మండల కన్వీనర్లు శిక్షణ పొందడానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల జేసిఎస్ సచివాలయ కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

యువగళాన్ని శాసనమండలిలో వినిపిద్దాం

- గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్య దర్శులు, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు ధారు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ యూనిట్ ఇంచార్జ్ గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని వారికి వైసీపీ పాలనలో జరిగిన అన్యాయాలను వివరించి ఓటు వేయించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీడీపి బలపరిచిన కంచర్ల శ్రీకాంత్ చౌదరిని గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ వైసీపీ పాలనలో మోసపోయిన నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగులు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు సమిష్టిగా కృషి చేసి పట్టభద్రులను ఇంటింటికి వెళ్లి కలుసుకొని వారికీ వైసీపీ వైఫల్యాలను వివరించాలని, మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడైన శ్రీకాంత్ చౌదరిని గెలిపించుకొని శాసనమండలిలో యువగళాన్ని వినిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్నీ మండలాల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్, ఇంచార్జ్‌లు, ముఖ్య టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లాభ ప్రదమైన వ్యవసాయానికి డ్రిప్, స్ప్రింకర్లు ఉపయోగం కీలకం

విశాలాంధ్ర-తాళ్లూరు : లాభప్రదమైన వ్యవసాయానికి డ్రిప్, స్ప్రింకర్లు పైపుల ఉపయోగం కీలకమైనదని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని నాగంబొట్లవారిపాలెం గ్రామంలో బుధవారం రైతులకు డ్రిప్‌లు, స్ప్రింకర్లు, పైపులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో నీటి వినియోగం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొని ఉన్నదని ఈ నీటి వినియోగంలో డ్రిప్, స్ప్రింకర్లను ఉపయోగించినట్లయితే ఒక ఎకరానికి వాడినటువంటి నీటిని వీటి ద్వారా 8-10 ఎకరాల పండ్ల తోటలకు, 4-6 ఎకరాల ఆరుతడి పంటలకు అదే నీటిని ఉపయోగించవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎంఐపి ప్రాజెక్టు ద్వారా 5 ఎకరాల లోపు రైతులకు 90 శాతం,5-10 ఎకరాల రైతులకు 70 శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే మండలంలో 324 మంది రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా వీటి కొరకు పేర్లు నమోదు చేయించారని, వారిలో 32 మందికి 25 లక్షలకు సంబంధించిన పరికరాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నీటి వినియోగంలో పొదుపును పాటించాలని ఆయన సూచించారు. గ్రామ ఉపసర్పంచ్ ఎస్కే మస్తాన్‌వలి, గ్రామ వ్యవసాయ సహాయకులు డి శ్రీను, పెద్దన్న, వెంకటేశ్వర్లు, లింగారావు, శ్రీను, పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : తెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని కోరుతూ మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు తాడేపల్లిగూడెం టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి టిడిపి నాయకులు బుధవారం మండలంలోని పెదారి కట్ల గొట్లగట్టు సిద్దవరం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఓటర్లు కలుసుకొని టిడిపి బలపరిచిన అభ్యర్థి శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ టిడిపి క్లస్టర్ ఇంచార్జి చప్పిడి రామలింగయ్య నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గొట్లగట్టు సర్పంచి పీసుకుదేవ్ మాజీ సర్పంచ్ పరిటాల సుబ్బయ్య యూనిట్ ఇన్చార్జీలు నువ్వా కాటమరాజు కందిర నాసరయ్య భీమాంజనేయరెడ్డి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, బాలయ్య, ఆయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్లు అందజేసిన సర్పంచ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ పెంచిన కానుకను సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు. బుధవారం మండలంలోని వెలిగండ్లలో ఒకటవ తేదీ మార్చి నెలలో సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ఆధ్వర్యంలో వాలంటరీలు, గృహ సారథులు కలసి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి తిరిగి పెన్షన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకము ప్రజలకు చేరే విధంగా సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అందిస్తూ అవ్వ తాతలను ఆదుకుంటున్న ఏకైక నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఇన్ని సమస్యలు ఎదురైనప్పటికీ ప్రజల పక్షాన నిలబడి అన్న మాటకు కట్టుబడి ఉన్న ఏకైక వ్యక్తి జగనన్నని అన్నారు ఈ కార్యక్రమంలో వాలంటీర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా 'గోలి'



విశాలాంధ్ర-ఒంగోలు : వైసీపీ ప్రకాశం జిల్లా బిసి సెల్ అధ్యక్షులుగా గోలి తిరుపతి రావు ఎంపికయ్యారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తిరుపతి రావు మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్‌కు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసలరెడ్డితో పాటుగా వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 2024 ఎన్నికలలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయన్నారు. జగన్ అన్ని బిసి కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు చేయటంతో పాటుగా వాటికి చైర్మన్‌లు, డైరెక్టర్లును నిమమించి రాజ్యాధికారంలో బిసిలను భాగస్వాములను చేశారన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ జగన్ బిసిలకు తగిన గౌరవం ఇస్తున్నారన్నారు. ప్రతి బిసి రానున్న ఎన్నికలలో జగన్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

5న ఆర్ఎంపీల జిల్లా మహాసభలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 5వ తేదీన స్థానిక కాపు కళ్యాణ మండపంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భట్టు బాలాజీ, కె బాలచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని ఆర్ఎంపీ లందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

గడ్డి వాము దగ్ధం

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని స్థానిక కోనేటివీధిలో గల సయ్యద్ ఇస్మాయిల్ కు చెందిన గడ్డి వాము ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో, వారు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఉపయోగం లేకుండా పోయింది. దాదాపు 20 వేలు నష్టం వాటిల్లినట్లు ఇస్మాయిల్ తెలిపాడు.

మాదకద్రవ్యాల వినియోగంతో అనర్థాలు



విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ అధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేక ఉద్యమం ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు జరుగుతున్న ప్రచారోద్యమంలో బాగంగా బుధవారం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ సీఐ భీమానాయక్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మూడు విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మొదటిది సోషల్ మీడియా యొక్క ఫేస్బుక్, ఇంస్ట్రాగ్రామ్, ట్విట్టర్ లాంటి వాటికి దూరంగా ఉండాలని, రెండవది మన కన్న తల్లిదండ్రుల కన్న కలలు, కెరియర్ సరైన దారిలో విజయం సాధించినప్పుడు వారిలో ఆనందం వెల్లివెరియాలని, మూడవది మత్తు, మాదకద్రవ్యాలే కాకుండా ప్రేమ, చెడు స్నేహం మొదలైన వాటికి దూరంగా ఉన్నప్పుడే నిజమైన సక్సెస్ అని, హృదయంనుండి వచ్చే వాక్పటిమతో, మోటివేషన్ స్పీకర్‌గా విద్యార్థుల మనస్సులలో నాటుకునేలా అవగాహన కల్పించారు. మరో అతిథి స్పెషల్ ఎనోర్స్మెంట్ బ్యూరో(సెబ్) సర్కిల్ ఇన్స్పెక్టర్ రాగమయి గారు మాట్లాడుతూ డ్రగ్స్ యొక్క వివరాలు, వాటి దుష్పరి ణామాలను గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వెన్నా కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వాస్తవమైన సక్సస్ ఎలా ప్రాప్తం ఆవుతుందో క్షుణ్ణంగా వివరించారు. యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రభుత్వం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చేస్తున్న కృషిని దృష్టిలో ఉంచుకుని యంపిజే రాష్ట్ర శాఖ రాష్ట్ర వ్యాప్తంగా తమ సొంత నిధులతో యాంటీ డ్రగ్స్ క్యాంపేయిన్ ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు ప్రచార ఉద్యమాన్ని ప్రారంభిం చిందని.. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 20 జిల్లాలలో డెబ్బైకి పైగా స్కూళ్లలో కళాశాలలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు చేసిందని, పూర్తి మత్తు పదార్థాల నిషేధమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. యంపిజే ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం మాట్లాడుతూ దేశానికి వెన్నెముక ఐన విద్యార్థులు, యువతను మత్తు, మాదకద్రవ్యాల నుండి కాపాడినప్పుడే దేశాన్ని కాపాడుకున్న వారమౌ తామన్నారు. ఇలాంటి ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేయబోతున్నమని, ఇలాగే అధికారులు సహాయ సహకా రాలను అందించాలని కోరారు. చివరగా యాంటీ డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ రంగ నాయకులు, కళాశాల ఎఓ బచ్చు ప్రభాకర్ రావు, ఎన్ఎస్ఎస్ కళాశాల మరియు మీడియా ఇంచార్జి పి అనిల్ కుమార్, వివిధ ఫ్యాకల్టీల అధిపతులు, విద్యార్థిని, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

వైసీపీలోకి ఇండ్ల వెంకట రవి కుమార్‌రెడ్డి

ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణ తెలుగు యువత మాజీ అధ్యక్షులు, ఇండ్ల ఫౌండేషన్ చైర్మన్ ఇండ్ల వెంకట రవి కుమార్‌రెడ్డి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి ఇండ్ల ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే కెపి ఇండ్ల ఫౌండేషన్ చైర్మన్ ఇండ్ల రవి మెడలో వైసీపీ కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి మాట్లాడుతూ ఇండ్ల ఫౌండేషన్‌ను స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలు, అనాదుల అభిమానాన్ని చూరగొన్న రవికుమార్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసిపిలోకి చేరడం హర్షణీయమని అన్నారు. పార్టీలోకి చేరిన రవి కుమార్‌ను ఎమ్మెల్యే కెపి అభినందించారు. వైసీపీలోకి చేరిన సందర్భంగా ఇండ్ల ఫౌండేషన్ చైర్మన్ ఇండ్ల రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



తపనను చూశానని, అలాగే నియోజక వర్గ ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిరళ కృషి చేస్తునే మరోవైపు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి ఆశయాలకు మెచ్చి పార్టీలోకి చేరడం జరిగిందని అన్నారు. ఫౌండేషన్ సేవలను కొనసాగిస్తూనే మరోవైపు పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని రవి కుమార్‌రెడ్డి అన్నారు. వైసీపీ లోకి చేరిన సందర్భంగా ఇండ్ల రవి కుమార్‌ను వైసీపీ నాయకులు అభినందించారు. నియోజకవర్గ వైసీపీ యువ నేత కుందూరు క్రిష్ణమోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ బొగ్గరపు శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ కె.నగేష్, కొత్త క్రిష్ణ, వైసీపీ నాయకులు యమ్ ఉత్తమ్ కుమార్, బట్టగిరి తిరుపతిరెడ్డి, డి.నాగరాజప్ప గౌడ్, బొగ్గరపు వెంకట రమణ పాల్గొన్నారు.

దేవాలయంలో ముఖద్వారం నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్థానిక వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సమీపంలో నిర్మించతల పెట్టిన ముఖ ద్వారానికి బుధవారం అర్చకులు శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఒంగోలు గోపాల్‌నగరానికి చెందిన అప్పన బోయిన సంజీవరావు, అరుణజ్యోతి దంపతులు ఈ నిర్మాణానికి సహకారం అందిస్తున్నారు. ఆరులక్షల రూపాయల వ్యయం కానున్న ఈముఖద్వారం నిర్మాణానికి జరిగిన పూజా కార్యక్రమానికి అప్పనబోయిన వీరాంజనేయులు, అంజనీదేవి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ మాధవరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణవేణి, దేవాలయ పాలకమండలి సభ్యులు రాజుకోటేశ్వరమ్మ, గోకరాజు తాతయ్య, మాలకొండయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయండి

కలెక్టర్ ఏఎస్ దినేస్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా మినరల్ ఫండ్ ద్వారా చేపట్టిన పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేస్‌కుమార్ ఆదేశించారు. వీటి కేటాయింపు, పురోగతిపై బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు డీఎంఎఫ్ ద్వారా మొత్తం 2341 పనులకు అనుమతులు మంజూరు చేగా వాటిలో 1103 పనులు పూర్తి అయ్యాయని, మిగితావి వివిధ స్థాయిలలో ఉన్నాయని అధికారులు వివరించారు. కాగా ఇతర పథకాలలో చేపట్టడానికి పెద్దగా అవకాశం లేని అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కెనాల్ కల్వర్టులు మరియు రిపేర్లు, శానిటేషన్ పనులు, ఆర్‌ఓ ప్లాంట్ల వంటి అభివృద్ధి పనులను డీఎంఎఫ్ ద్వారా చేపట్టడానికి ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఈ నెల 20 నాటికి సమర్పించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్పొరేట్ సోసోషల్ రెస్పాన్స్ బులిటీ నిధులను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఏ విధంగా ఉపయోగించాలో తగిన ప్రతిపాదనలు రూపొందించాలని కూడా కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాధరావు, పంచాయితీరాజ్ ఎస్ఈ కొండయ్య, ఆర్అండ్‌బి ఎస్ఈ విజయరత్నం, సీపీఓ వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్షా అభియాన్ ఈఈ మన్నయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు శ్రీశైలం ట్రైబల్ ఏరియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వద్దు వెళ్లకండి

- అడ్డం తిరిగిన వార్డెన్
- విద్యార్థినులను బాలికల హాస్టల్‌కు తరలించిన అధికారులు

విద్యార్థినులను అడ్డుకుంటున్న వార్డెన్ జగదీశ్వరి

బీసీ హాస్టల్‌కు చేరుకున్న విద్యార్థినులు

విశాలాంధ్ర - శింగరాయకొండ : ఎక్కడికి మీరు వెళ్ళేది.. ఎక్కడకు వెళ్ళొద్దు... ఇక్కడే ఉండండి... లోపలికి పొండి అంటూ వార్డెన్ జగదీశ్వరి మాట్లాడటంలో అధికారులు సైతం ఖిన్నులయ్యారు. గత కొంతకాలంగా స్థానిక ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటున్న ఇంటర్మీడియట్ విద్యార్థినుల ఇబ్బందులు వెలుగు చూస్తున్న విషయం తెలిసిందే. ఆ ఇబ్బందులను తొలగించేందుకు సోషల్ వెల్ఫేర్ అధికారులు బిసి హాస్టల్‌కు విద్యార్థినులను మార్చాలని నిర్ణయించారు. విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించినందుకు హాస్టల్ వార్డెన్ జగదీశ్వరిని సస్పెండ్ చేశారు కూడా. ఆ ఆర్డర్‌ను తీసుకోవడానికి తిరస్కరించిన వార్డెన్ జగదీశ్వరి ఈరోజు విద్యార్థినులను బిసి హాస్టల్‌కు పంపడానికి కూడా అంగీకరించలేదు. సామాన్లు సర్దుకుంటున్న విద్యార్థినులను ఎక్కడికి వెళ్ళేది వెళ్ళొద్దు అంటూ అడ్డుకున్నారు. ఇన్నిరోజులూ ఈ అధికారులంతా ఎక్కడికి వెళ్ళారంటూ తిరుగుబాటు చేశారు. విద్యార్థినిలను బిసిహాస్టల్‌కు తరలించేందుకు వెళ్ళిన ఎఎస్‌డబ్ల్యువో ఇతర అధికారులు అతి కష్టం మీద అక్కడనుండి విద్యార్థినులను బిసి హాస్టల్‌కు తరలించి తమ పని పూర్తిచేశారు. ఎఎస్‌డబ్ల్యువో దానయ్య తోపాటు, విఆర్‌ఓ తిరుమల, ఆర్ఐ తిరుమలరావు, మహిళాపోలీసు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం మీద ఎట్టకేలకు విద్యార్థినులు బిసి హాస్టల్‌కు చేరారు.

పద్ధతి మార్చుకోకుంటే బదిలీ చేయించుకోండి

- దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు ఆగ్రహం

విశాలాంధ్ర - శింగరాయకొండ : భక్తులకు సౌకర్యవంతంగా, దేవస్థానం నిబంధనలకు అనుగుణంగా పనిచేయలేకపోతే ఇక్కడి నుండి ఉద్యోగులు ఎవరైనా బదిలీ చేయించుకోని వెళ్ళిపోవాలని శ్రీవరాహలక్ష్మీనారసింహస్వామి దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు ఇవో కృష్ణవేణి, ఇతర సిబ్బందిపై విరుచుకుపడ్డారు. ప్రతి ఉద్యోగిపైనా ఆరోపణలు వస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఉద్యోగులు ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలని అలా చేయలేకపోతే ఆవిధులకు అర్థం లేదని ఆయన ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కార్యాలయానికి ఉద్యోగులు సరైన వేళల్లో రావడం లేదని ఇవో కృష్ణవేణిని చైర్మన్ మాధవరావు ప్రశ్నించారు. కేవలం భక్తులకు సౌకర్యార్థమే ఉద్యోగులు ఉన్నారన్న విషయం గుర్తించాలని ఆయన కోరారు. ఎవరి విధుల్లో వారు ఉండి పనిచేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పనిచేయలేకపోతే స్వచ్ఛందంగా బదిలీ చేయించుకుని వెళ్ళవచ్చు అన్నారు. మరోసారి ఇటువంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని ఇవోను హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక భద్రతకోసం చట్టం చేయాలి

- ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి
- ఏప్రిల్ నుంచి ఉద్యమానికి శ్రీకారం
- ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆస్కార్‌రావు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు అభద్రతా భావంలో ఉన్నారని, వారి ఆర్థిక భద్రత కోసం చట్టం తేవాలని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆస్కార్‌రావు అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆస్కార్‌రావు మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలను చూసి ఓట్లేసి గెలిపించుకున్నా మన్నారు. అయితే జగన్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా నెలనెల జీతాలు వేయటంలో కూడా అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. ప్రభుత్వ నవరత్నాలను ప్రజలకు చేరవేస్తూ వాటి అమలుకు దోహదపడుతున్న ప్రభుత్వ ఉద్యోగులను పదో రత్నంగా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రజాసంక్షేమ పథకాల పేరుతో తాము నెలనెలా దాచుకున్న ధనాన్నికూడ మాకు చెప్పకుండా నేరుగా బ్యాంకు ఖాతాల నుండి డ్రా చేసుకున్నారన్నారు. ఈ పాటికే ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. ఈ విషయాలను తాము గవర్నర్ దృష్టికి తీసుకుపోతే తమ సంఘానికి గుర్తింపు రద్దు ఎందుకు చేయకూడదంటూ నోటీసులు పంపారన్నారు. తామే బానిసలం కాదని, తాము చేసిన పనికి మాత్రమే డబ్బులు అడుగుతున్నామని,తమవి గొంతెమ్మ కోర్కెలు కావాలన్నారు. ప్రభుత్వం వెంటనే దిగి రాని పక్షంలో ఏప్రెల్ నెల నుండి ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్‌కుమార్‌రెడ్డి, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల సంఘం నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం ఎస్పీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా చట్టాన్ని అతిక్రమించకూడదని, ఎన్నికలకు ముందు రోజు నుంచి బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు విధులలో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేకంగా సూచనలు చేయాలని ఎన్నికలు జరిగే ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. మద్యం, బహుమతులు, నగదు పంపకాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు సూచనలు చేస్తూ పెట్రోలింగ్ తిరగాలన్నారు. పోలింగ్ జరిగే పరిధిలోని చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో గతంలో పాల్గొన్న వారిని గుర్తించి ముందస్తు బైండ్‌ఓవర్ చేసి ఎమ్మార్వో ముందు హాజరు పరచాలన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ ప్రాంతాల్లో పోలింగ్ జరిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని కేటాయిస్తామని పోలింగ్ జరిగే ఏరియాలో చెక్ పోస్ట్‌లోనే ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు మరింత బాగా పెంచాలని అదే సమయంలో చెక్ పోస్ట్ వద్ద ఏదైనా అక్రమ మద్యం గంజాయి వంటివి తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ జరిగే ప్రాంతంలో 100 మీటర్ల దూరం వరకు మార్కింగ్ చేసి 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఎలక్షన్ జరుగుతున్న సమయంలో 100 మీటర్ల లోపు అభ్యర్థులు ఎటువంటి ప్రచారం చేయకుండా చూడాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో పాత నేరచరిత్ర లేని వారికి ఏజెంట్లుగా అవకాశం కల్పించేలా సిబ్బందికి సూచనలు చేయాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలక్షన్ జరిగేందుకు కృషి చేయాలన్నారు. చీరాలలోని స్ట్రాంగ్ రూమ్ వద్ద ప్రత్యేక గార్డు ఏర్పాటు చేసి స్థానిక అధికారులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి. మహేష్, చీరాల బాపట్ల డిఎస్పిలు పి.శ్రీకాంత్, ఎ.శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బాల మురళీకృష్ణ, అడ్మిన్ తదితరులున్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ ప్రచారం

విశాలాంధ్ర-వెలిగండ్ల : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొగులూరు గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శాసనమండలికి పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలని పంచాయతీలో 130 ఓట్లు నమోదు అయినవని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు టిడిపి అభ్యర్థిని గెలిపించాలని ఓటరు దగ్గరికి వెళ్లి అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొండు భాస్కర్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, యద్దనపూడి సాల్మన్‌రాజ్, ఆవుల మాలకొండరెడ్డి తదితర తెలుగుదేశం కార్యకర్తల పాల్గొన్నారు.

హాజీ కుటుంబ సభ్యులను పరామర్శించిన కదిరిపార్ధసారధి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలపరిషత్ మాజీకోఅప్షన్ సభ్యుడు షేక్ హాజీ తల్లి అకాలమరణం చెందగా బుధవారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి సీయస్ పురంలోని హాజీ నివాసానికివెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. హాజీ తండ్రి ఖాసీంపీరా కుటుంబం తమతో సన్నిహితంగా ఉండేవారని హాజీ తల్లి అకాలమరణం బాధాకరమని తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్ధసారధి, సయ్యద్ హుసేన్ పీరా, రుసుం అహ్మద్, పలువురు మైనారిటీ నాయకులు ఉన్నారు.

సంక్షేమ పాలన సీఎం జగనేకే సాధ్యం

- మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలో అన్నీ వర్గాలకు సంక్షేమ పాలన అందించటం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. వేమూరు మండలం బలిజేపల్లి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి వైసీపీ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. అనంతరం మంత్రి మేరగ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక పింఛన్ మొత్తాన్ని విడతల వారీగా పెంచుతున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మాదిరిగా కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి ముంగిటకే వచ్చి చేరుతుండడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, జడ్పీటీసీ గాజుల హేమలత, ఎంపీపీ ఎల్లమాటి మోహన్ ఎంపీటీసీ కొండూరు నాగరాజుకుమారి, సర్పంచ్ బొజ్జ వెంక యమ్మ, నాయకులు కోగంటి లవ్ కుమార్, గుండాల ప్రతాప్, జల్లి ఏబు,.కంచర్ల సుశీలరావు. బెల్లంకొండ శివ పార్వతి,రావిపూడి శ్రీనివాసరావు, రావిపూడి బుజ్జిబాబు, కస్తూరి సాంబశివరావు, తదితరులున్నారు.

పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సమయానికి మందులు వేసుకుంటూ పోషకాహారం తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధి నుంచి బయటపడవచ్చని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 25 మంది క్షయ రోగులకు ఒక నెలకు సరిపడా పోషకాహార పదార్థాలతో కూడిన కిట్‌లను బుధవారం కలెక్టరేట్‌లో ఆయన పంపిణీ చేవారు. ఒక్కో రోగికి ఆరు నెలల పాటు వీటిని అందించడానికి రూ.4200లు ఖర్చు అవుతుంది. ఈ విధమైన ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే జిల్లా స్థాయి అధికారులు ముందుకు వచ్చారని, భారత్ బయోటెక్ కంపెనీ 25 మందికి, గ్లాండ్ ఫార్మా కంపెనీ 500 మందికి సహాయం చేయడానికి ముందుకు వచ్చినట్లు అధికారులు చెప్పగా, సహాయం చేసే స్థాయి ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్, జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎస్ రత్నకుమారి, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గం టిటిడి పాలక మండల సభ్యులు మరియు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు హనుమంతునిపాడు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ మారెళ్ళవారి పల్లిలో బుధవారం మండల ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి కొళాయి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తిమ్మారెడ్డిపల్లి వైసిపి ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ చేతుల మీదుగా నూతనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులు, సర్పంచ్ భవనం క ృషా?రెడ్డి, గురు ప్రసాద్,తిరుపతయ్య, ఓబులు, శ్రీను, వెంకటేశ్వర్లు, వెంకి, మేరమ్మ, చెన్నమ్మ, రమణయ్య, మల్లెం కొండయ్య తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరాలంటే విద్యే మార్గం

విశాలాంధ్ర - చీరాల : జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే విద్య ద్వారానే సాధ్యమని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఇస్తర్ల బాబురావు అన్నారు. చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చీరాల సెయింట్ మార్క్ లూథరన్ జూనియర్ కళాశాలలో విద్యార్థినీవిద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని కాలేజీ ప్రిన్సిపాల్ పి.సునీతకి అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబూరావు మాట్లాడుతూ పరీక్షల సమయం కాబట్టి వారు ఇంటికి వెళ్లి భోజనం చేసి రావడానికి సమయం వృథా అవుతుందని, ఏకాగ్రత దెబ్బతింటుందని, కళాశాలలోనే భోజనం చేసి బాగా చదువుకొని పరీక్షలలో ఉత్తర్ణులు కావాలని అన్నారు. చదుకున్న కాలేజీకి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, కరస్పాం డెంట్ శీలం విద్యాసాగర్, ప్రిన్సిపాల్ పిసునీత, జి పుష్పరాజ్, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులు పనిచేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులు పనిచేయాలని బాపట్ల జిల్లా విద్యా శాఖాధికారి పీజేవీ రామారావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పర్చూరు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రాథమిక బాధ్య తగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఉంటారని, విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు తన పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలను తనిఖీలు చేసి నివేదికను అందించాలని ఆదేశించారు. సమావేశంలో నాడు-నేడు పథకం జిల్లా నోడల్ అధికారి ఉన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం రైల్వే స్టేషన్లో బుధవారం వేటపాలెం నుండి ఒంగోలు వైపు సిమెంటు దిమ్మలతో వెళుతున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. రైలు డ్రైవరు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రెండు గూడ్స్ బోగీలు పట్టాలు తప్పయి. సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొన్న రైల్వే సిబ్బంది పునరుద్ధరణ పనులు చేపట్టారు. గత కొన్ని నెలల క్రితం కూడా అదే రైల్వే ట్రాక్ పై పట్టాలు తప్పిన సంఘటన జరిగింది. ప్రమాదం జరిగింది గూడ్స్ రైలు కావడంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

రెండవరోజు ఐటీ దాడులు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరులో రెండోరోజు బుధవారం సైతం ఐటీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. టంగుటూరులోని పొగాకు బోర్డు డైరెక్టర్ గుత్తా వాసు గృహంలో అతనికి సంబంధించిన గోడౌన్‌లలో సైతం ఐటీ అధికారులు తనిఖీలు కొనసాగిస్తున్నారు. అయితే ఒంగోలులో ఒకరోజు మాత్రమే ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించగా, టంగుటూరులో రెండోరోజు కూడా నిర్వహించడం గమనార్హం.

ఆక్వా రైతు గూడెంలో చోరీ

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని అనంతరం గ్రామం వెళ్లే సమీపంలో ఆక్వా రైతు గూడెంలో దొంగతనం జరిగిందని డి పూర్ణచంద్ర ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై ఎస్‌కే ఖాదర్బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళితులపై దాడులు నియంత్రించండి

విశాలాంధ్ర - చీరాల : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయిన నేటికి దళితులపై దాడులు జరుగుతున్నా యంటే పాలకులు దేశాన్ని ఎటు నడిపిస్తున్నారో ఆలోచించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. బుధవారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో బహుజను లపై దాడులు ఆపాలని చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేసి డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసినా ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు.

నాయి బ్రాహ్మణులకు జగన్ చేసింది శూన్యం

టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : చేతి వృత్తి, సంగీత వాయిద్య కళాకారులైన నాయి బ్రాహ్మణులను వీధి అంగళ్లుకు ఇచ్చే పదివేలు ఇచ్చి జగన్ ప్రభుత్వం అవమానకరంగా చూస్తుందని మాజీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు ఎద్దేవాచేశారు. స్థానిక టీడీపీ కార్యాలయం నందు బుధవారం నాయి బ్రాహ్మణ కార్యకర్తల ఈమసమావేశం జరిగింది ఈసమావేశనికి హాజరై ఈ సందర్భంగా గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ వ ృత్తిదారులకు లక్ష రూపాయలు మరియు 50 శాతం సబ్సిడీతో లక్షల కొద్ది లోన్లు టీడీపి ప్రభుత్వము ఇచ్చిందన్నారు. అదే జగన్ ప్రభుత్వం పదివేల రూపాయలు ఇచ్చి పాలాభిషేకాలు చేయించుకుంటున్న అసమర్ధ ప్రభుత్వం ఇది అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద కేటాయించిన 10 శాతం నగదు చెక్కులను ఇప్పటికీ జగన్ ప్రభుత్వం వెనక్కు ఇవ్వలేక పోయిందని అన్నారు. విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే జగన్ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేకపోయిందని తెలిపారు. దేవాలయాల్లో ఆలయ కమిటీలకు నాయి బ్రాహ్మణులను నియమిస్తానని ఆర్డినెన్స్ తీసుకువచ్చి, గతంలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులను కూడా తొలగించి జగన్ ప్రభుత్వ నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ చేతనే ఛీ కొట్టించుకున్నారు అని అన్నారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధి మరియు వారికి గల అవకాశాలను మెరుగుపరచడానికి నాయి బ్రాహ్మణ సవిత కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామ, మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సవిత కమిటీలను ఏర్పాటు చేసే బాధ్యత స్థానిక నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు కరేటి నరసింహారావుకు అప్పగించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులుగా జీ ఆంజనేయులు వ్యవహరించారు. అనంతరం దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు కే నరసింహారావు, గ్రామ అధ్యక్షుడు ఎమ్ సుబ్బారావు, జీ రత్తయ్య, ఎస్ నరసింహారావు, ఎమ్ శ్రీను, టీడీపీ నాయకులు పాపులూరి నారాయణస్వామి చౌదరి, మందాడి వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ అధ్యక్షురాలు మాధవి లత, నల్ల గట్ల సుబ్బారావు, దావులూరి అనిల్ కుమార్, గుంటూరు రంగనాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదలపై స్వారీ కాదు సేవ చేయాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : పేదలకు "సేవ" చేస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు పేదల జీవితాలపై "స్వారీ" చేస్తున్నారు. కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కష్టాలు పడుతున్న ఆడపడుచుల కన్నీరు తుడిచి పొగరహిత సమాజాన్ని నిర్మించేందుకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లను పంపిణి చేసి ధరలను పెంచుతూ పాలకులు వినియోగ దారులను ఆర్థికంగా దోపిడి చేస్తోంది. ఇప్పటికె పెరిగిన ధరలతో అల్లాడుతున్న ప్రజానీకంపై మోడీ సర్కార్ మరోసారి గ్యాస్ ధరలను పెంచి నడ్డివిరిచింది. తాము అధికారంలోకి వస్తే అధిక ధరలను అరికడతామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనల్లో వంట గ్యాస్ ధరలు పెంచడం చూస్తుంటే ఈ పాలకులు చెప్పేది ఒకటి చేసేది మరోకటి అన్నది స్పష్టమౌతుంది. ఒక వైపు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు మరోవైపు చుక్కలను చూపుతున్న కూర గాయల ధరల పెరు గుదలతో ఆర్థిక పరమైన ఇబ్బదులతో సతమతమవుతున్న ప్రజానీకంపై కేంద్ర ప్రభుత్వం నేడు వంట గ్యాస్ ధరను పెంచి ప్రజలపై భారాన్ని మోపడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదరికం నిర్మూలనే మా ధ్యేయం. బలహీన వర్గాల సంక్షేమమే మా లక్ష్యం. అంటూ వేదికలపై ఉపన్యాసాలు చేస్తూనే పేదలపై పెనుభారాలను మోపుతూ కార్పోరేట్ సంస్థలకు పాలకులు ఊడిగం చేస్తున్నారంటూ పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధి కారంలోకి వచ్చిన తరవాత ప్రజా సంక్షేమాన్ని విస్మరించి భారాలను మోపడమే పనిగా సబ్సీడీలను రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించారు.. కట్టెల పొయ్యి పోయింది. గ్యాస్ ధర భారంగా మారింది. గ్యాస్ సిలెండర్ కొనాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. గ్యాస్‌ను ధరలను పెచుతూ పేదల వద్దనుంచి డబ్బు గుంజుతుందటున్నారు. 2014 మార్చిలో 14.2 కిలోల గ్యాస్ ధర రూ. 410లు ఉన్న గ్యాస్ సిలెండర్ ధర నేడు రూ. 1150లకు పెంచేశారు. పస్తుతం కేంద్ర ప్రభుత్వం 14.2 కిలోల గృహ వినియోగ గ్యాస్ సిలెండర్‌కు బుధవారం కేంద్ర ప్రభుత్వం రూ. 50లు ధర పెంచడంతో సిలెండర్ ధర రూ. 1150లకు చేరింది. పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని చెప్తూనే సంక్షేమ పథకాలను రద్దుచేస్తూ పెద్దోళ్ళకు దోచి పెడుతుదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే పన్ను అన్న నినాదంతో అమలులోకి తీసుకు వచ్చిన వస్తు సేవల పన్ను (జిఎస్టీ) ని అమలులోకి తీసుకు వచ్చి కార్పోరేట్ శక్తుల గళ్ల నిండుతుంది. గ్యాస్, పెట్రోలు, డిజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం జిఎస్టి పరిదిలోకి ఎందుకు తీసుకురావడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా పేద, మద్య తరగతి వర్గాల ప్రజల జీవనం దుర్భరంగా మారుతుంది. పాలక ప్రభుత్వాలు అనుసరి స్తున్న విదానాలపై ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్దమైనప్పుడే వారు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి మార్గ ఏర్పడుతునందున్న ఆదిశగా పోరుబాట సాగిస్తారని ఆశిద్దాం...